ప్యాడు వదిలిన మంచితనం

వాసిపల్లె వెంకట సుబ్బారెడ్డి

"రంగయ్యా! నా మాట విను! పెద్ద వాళ్లతో గూడిన పని! ఆయన చూస్తే నా- గ్రామంలో కెల్లా పెద్ద రైతు! పైగా- సర్పంచ్! ఇది నీకు మాత్రమే సాధ్యమయ్యే పని! కాబట్టే- నన్ను నీ వద్దకు పంపాడు! బాగా ఆలోచించుకో! గతించిన విషయాలను మనసులో ఉంచుకోని, ఇంకా పంతాలకు, పట్టింపులకు పోవడం ఏమంత మంచి పని అనిపించుకోదు! అందుకే ఈ సహాయాన్ని నీ వాయనకు తప్పకుండా చెయ్యి! పైగా ఆయన నీ రుణం ఉంచుకోడు గూడాను!" వేపపుల్లతో పళ్లు తోముకుంటూ- "పంతులు"అని పిలువబడే ఆ వ్యక్తి వృద్ధుడైన రైతు కూలి రంగయ్య గుడిసె ముందు నిలువబడి అతనికి నచ్చచెప్పడానికి శత విధాలా ప్రయత్నిస్తున్నాడు.

"అయ్యా! మీరు సదువుకున్నోరు! అన్నీ తెలిసినోరు! కాని, నా కడుపులో మండే మంట మీకేం తెలుస్తదయ్యా! మేమెంత కూటికి లేనోల్లమైనా- కూలీ నాలీ చేసుకుని పొట్ట బోసుకునే వాల్లమైనా- మాకూ మానం, మర్యాద ఉంటాయయ్యా! అందుకే నేను మాత్రం నా పేవం పోయినా ఫరవాలేదుగాని ఆల్ల యింటి దరిదాపులకు గూడా రాను! రాలేను. చమించండయ్యా!" అన్నాడు రంగయ్య వణికే కంఠంతో. పంతులుతోటి సర్పంచ్ గారింటికి వెళ్లడానికి అతడు ససేమిరా అంగీకరించడంలేదు!

ఎండు పుల్లల్లాంటి కాళ్లు, చేతులు కలిగి- ఉన్న బక్క ప్రాణి ఆత్మాభిమానానికి పంతులు ముక్కుమీద వేలేసుకున్నాడు. అయినప్పటికీ తన ప్రయత్నాన్ని విరమించలేదు.

"నిజమే రంగయ్యా! నీ మాటను నేను కాదనడం లేదు! జరిగిపొయ్యిందేదో జరిగి పొయ్యింది! దాన్ని పట్టుకుని నీవింకా మొండిగా వ్యవహరించడం ఏమీ బాగా లేదు రంగయ్యా! మనమూ- ఈ వూరిని నమ్ముకుని జీవించేవాళ్లం! పెద్దా, చిన్నా అందరికీ



అనుకూలంగా నడుచుకుంటేనే గాని మనకు గడవదు!" అని పంతులు అనగానే రంగయ్య చివాలున తలెత్తి-

"ఆ మాటనగాకు సామీ! ఈ ఊరు గాకపోతే ఇంకో ఊర్లవుద్ది! కట్టం చేసుకొని బతికేవోల్లకు ఏ ఊరైతేనేం! నేను మాత్రం నా గొంతులో పేనముండగా అల్లింటికాడ అడుగు పెట్టను!" రంగయ్య తలను అడ్డంగా ఊపేడు. ఇక లాభం లేదనుకుని పంతులు చివరిసారిగా-

"ఆఖరుమాటగా చెబుతున్నా రంగయ్యా! నీవు గొప్ప నిజాయితీగల్లవాడివని ఊరందరికీ తెలుసు! ఇప్పుడు నీ మంచితనాన్ని మరోసారి రుజువు చేసుకోడానికి ఇది నీకు మంచి అవకాశం. అపకారం చేసిన వాడికి ఉపకారం చెయ్యమని మన పెద్దవాళ్లు చెప్పారుకదా! అంచేత ఆ సద్భావంతోనైనా నీవు ఆ ఉపకారాన్ని వాళ్లకు చెయ్యి! ఈ విషయమై అమ్మగారు కూడా నీతో మరీ మరీ చెప్పమన్నారు!" ఎంతో అనునయంగా నచ్చచెప్ప సాగేడు పంతులు.

"అంతపెద్ద మనసు నాకు లేదయ్యా! నేను అలుపుడిని! దయచేసి నన్నిక వదిలి పెట్టండి! ఇప్పుడికే యెండబడిపోయింది! పొలంలోకి ఎల్లాల గద సామీ!" అంటూ మెల్లిగా గుడిసెలోకి జారుకుని-

"సిన్నీ! సద్ది కలుపు తొందరగా!" అన్నాడు రంగయ్య, ఇరవై సంవత్సరాల ప్రాయం గల తన ఏకైక పుత్రిక చిన్నితో.

ఇది లొంగే ఘటం కాదని నిర్ణయించుకున్న పంతులు తిరుగుముఖం పట్టాడు.

చిన్ని చద్దిని కలిపి రంగయ్య దోసిట్లో పోయసాగింది. అతడి మెదడు పొరల్లో ఆనాటి దుర్ఘటన తటుక్కున మెరిసి మాయమైంది. గుండె కలుక్కుమనగా "థూ" అని నోటిలోని చద్దిని ఉమ్మేసి, చేతులు కడుక్కుని లేచాడు.

చిన్ని తండ్రి చర్యకు విస్తుపోయి,

"ఏం అయ్యా! సద్దిలో ఉప్పేమైనా ఎక్కువ పడిందా?" అని అడిగింది అమాయకంగా.

"ఏంలేదులే! నేను పోతుండా గాని-మద్దేనేలకు మెరక చేనికాడికి కూడెత్తకరా!" అంటూ రంగయ్య చరచరా వెళ్లిపొయ్యాడు చిరిగిన పాత తుండుమ భుజాన వేసుకుని. చిన్ని తన తండ్రి వెళ్లిన వైపే చూస్తూ నిలుచుండిపోయింది చాలీ చాలని పమిటను సవరించుకుంటూ.

చిన్నికి పుట్టుకతోటే ఒక కాలు అవిటి. మూడేళ్ల ప్రాయంలోనే తల్లిని పోగొట్టుకున్న అభాగ్యురాలు. తనను ప్రాణంతో సమానంగా పెంచి పెద్ద జేసిన తండ్రికి వేళ కింత ఉడకేసి పెట్టి రుణం తీర్చుకుంటున్న ఉత్తమురాలు!

* * *

అప్పటికి సుమారు మూడు సంవత్సరాల క్రితం-

రంగయ్య కూలి పనికి వెళ్లి రాత్రి ప్రొద్దుపోయి ఇంటికి వస్తున్నాడు. గుడిసె ముందు కుక్క ఒకటి వెల్లికిలా పడుకుని గుండెలు పగిలేలా రోదిస్తున్నది! రంగయ్య దాన్ని "శేయ్!" అని అదిలించి నెమ్మదిగా గుడిసెలోకి అడుగు పెట్టాడు కలవరపడుతూ.

గుడిసె లోపల తన కూతురు చిన్ని నేలమీద కూర్చుని, మోకాళ్లలో తలను దూర్చి, ఎక్కిళ్లు పెడుతూ రోదిస్తున్నది! రంగయ్య లోపల అడుగు పెట్టగానే ఆయన కాళ్లను చుట్టుకుని హృదయవిదారకంగా విలపించసాగింది! కుక్కలు చింపిన విస్తరిలా ఉన్న కూతుర్ని చూడగానే రంగయ్య గుండెలు బ్రద్దలై పోయాయి! అచేతనుడై పోయాడు! కొంచెం సేపటికి తేరుకుని , నెమ్మదిగా ఆమెను లేపి, నులక మంచం మీద కూర్చోబెట్టి , తాను ప్రక్కన కూర్చుని, వీపు నిమురుతూ బుజ్జగించి- "ఏం జరిగిందో సెప్పమ్మా! " నా బంగారు తల్లీ! నీ ఏడుపును నేను సూడలేనమ్మా!" అని బ్రతిమాలసాగేడు.

కొంచెంసేపటికి చిన్ని తమాయించుకుని జరిగిన ఘోరాన్ని నెమ్మది నెమ్మదిగా చెప్పసాగింది.

"పొద్దుకొండలో పడ్డాక సెన్నారాయుడు వచ్చిండు! గుడిసె ముందు నిల్చోనున్న నన్ను "చుట్ట కాల్చుకోను నిప్పివ్వ" మన్నడు! నిప్పతేను గుడిసెలోకి వచ్చినా! సప్పుడు గాకుండా నా ఎనకనే లోపలికి వచ్చి, నన్ను గెట్టిగా వాటేసుకున్నడు! అరవబోతే నోటి మీద చెయ్యేసి అదిమిండు! " అరిత్తే సంపేత్తా! అంటూ నా గొంతు మీద సెయ్యేసిండు! ఊపిరాడక గిలగిలా తన్నుకున్నా వదిలిపెట్టలా! నేను భయంతో గడగడ వనకతా ఉంటే నన్ను కిందపడేసి.... నన్ను... సెరిసిండయ్యా!"

చిన్ని ఏడుపు కట్టలు తెంచుకున్నది.

రంగయ్య గభాలున మంచం దిగి-

"ఆ సరపంచి బామ్మర్ది సెన్నారాయుడా? నా కొడుకు వాడింత పని జేసిండా! వాడికేం పొయ్యే గాల మొచ్చిందమ్మా! మనింట్లో దూరి నీకీ అన్నాయం సెయ్యడానికి వాడికేం అపకారం సేసినం మనం? మనమేనాడైనా వాడి సొమ్ము తిని ఎగేసినమా లేక వాడి మోసేతి కింది నీళ్లు తాగుతుండమా! మన కట్టం మనకు తప్పదే! అసలు వాడేం మనసులో బెట్టుకోని మనింట్లో దూరిండు? నలుగురిలో మన పరువేంగాను? ఎంత లేనోళ్లమైనా మనకేమీ మానం మరియాదలు లేవా? నిన్ను సూత్తంటే నా కళ్లు తిరిగి పోతండయే తల్లా! తల్లి లేని పిల్లవు, గోవుతో సమానమైన దానివే నువ్వు! నిన్నీ అన్నాయం సెయ్యడానికి వాడికి మనసెట్టొచ్చిందమ్మా! వాడి చేతులిరిగిపోను! ఎప్పటికైనా ఒకయ్య సేతిలో పెట్టి నా బరువు దించుకుందామని నేను ఆశపడతా ఉంటే నిన్నీ గతి పట్టిచ్చినాడే వాడు! ఇక నీ బతుకేంగాను తల్లీ! నా గుండెలు పగిలి పోతుండయ్యే తల్లా!" అంటూ

టిట్ ఫర్ టాట్-24

"పిల్ల నచ్చిందిగా ముహూర్తాలు చూద్దామా?"

మరి కొన్ని వాగ్బాణాలు

"మీ కందరికీ నచ్చంగానే సరిపోయిందా? నాకు పిల్లాడు నచ్చలేదు."
- ఎస్. శ్రీనివాసమూర్తి (నెల్లూరు)

"పిల్ల నచ్చితేసరా ఏమిటి? ఆమె చేసే ఉద్యోగం కూడా నచ్చాలి కదా!"
- ఎ. రాంబాబు (తుని)

"పిల్ల నచ్చగానే సంబరం కాదండి- పిల్లాడుకూడా నచ్చాలిగా?"
- ఎస్. నరసింగరావు (విశాఖపట్నం)
-డి. జ్వాలా నరసింహారావు (నూజివీడు)

నేలమీద కూలబడి రంగయ్య గుండెలవిసేలా విలపించసాగేడు!

కొంచెం సేపటికి సర్దుకుని, ఏడుపుని దిగమ్రింగి-

"నేను బోయి ఆ సరపంచితోనే మాట్లాడొస్తా! నెయ్యన్నం తిన్న ఆ పెద్దమనిషి మనకు నాయం ఎట్టా సెయ్యడో సూద్దం" అంటూ రంగయ్య గుడిసె వెలుపలికి వచ్చాడు. సర్పంచ్‌గారింటి వైపుకు భారంగా అడుగులు వేయసాగాడు.

రాత్రి తొమ్మిది గంటలు కావస్తున్నది. అప్పటికే పొలాల్లో పనులుచేసి అలసి వచ్చిన జనాలు కలో అంబలో త్రాగి నిద్రలోకి జారుకుంటున్నారు.

మసక వెన్నెల,... ఆ సమయంలో - సర్పంచ్ తన యింటి ఆవరణలో- ఆరుబయట కుర్చీలో కూర్చుని, తాపీగా చుట్ట త్రాగుతున్నాడు. ఐదారుమంది ఆయన ముఖ్య అనుచరులు నేలపై చతికిలబడి, తమకు తోచిన విధంగా - కల్లబొల్లి కూతలు కూస్తూ - ఆయనకు ఆనంద్ధాన్ని కలిగిస్తున్నారు.

రంగయ్య రాక వారి ఆనందానికి అంతరాయాన్ని కలిగించింది. రంగయ్య కన్నుల నుండి అశ్రువులు జలజల రాలుతుండగా- గద్గద స్వరంతో - తన బిడ్డకు జరిగిన అత్యాచారాన్ని విన్నవించుకున్నాడు.

"అయ్యా! మేం దిక్కులేని పచ్చులం! మాకు జరిగిన ఈ అన్యాయం సూడండయ్యా! మాకు నాయం సెయ్యండయ్యా! గొప్ప మనసున్న మారాజులు మీరు! బిడ్డలను గన్న తండ్రులు" అంటూ చేతులు జోడించి అర్థించాడు.

సర్పంచ్ చుట్టను గట్టిగా పీల్చి, పొగ వదిలి రంగయ్యను ఎగాదిగా చూచాడు. చిరాగ్గా ముఖం పెట్టి -

"అంతా అయిపోయె ఇప్పుడు నన్నేం జెయ్యమంటవూ?" అని ప్రశ్నించాడు.

"మాకు నాయం సెయ్యమంటుండా సామీ! "

తిరిగి అదే వేడికోలు.

"ఏమి నాయం చెప్పాలయ్యా! వాడేమో గడ్డి దినే నాయాలు! యాడున్న నానా గడ్డీ వాడికి జాలడంలేదు! ఇలా నేను రోజా వాడి కేసులన్నీ విచారిస్తా ఉండాలంటే ఇక నాకు వేరే పనేం లేకుండా పొద్దస్తమానం అదే సరిపోద్ది! అందుకు నేనీ మద్దె వాడి సంగతి పట్టించుకోవటం అసలు మానేసినా! ఏం చేస్తాం రంగయ్యా! పోయిన మానం మల్లా రాదు! ఎట్లగో సర్దుకుపో! " అన్నాడు సర్పంచ్ తేలిగ్గా.

నలభీమపాకం



కచూరి

ఒక కప్పు గోధుమపిండి, మూడు కప్పుల పచ్చిబటానీ గింజలు, ఒక కప్పు నెయ్యి, తగినంత పోపు- మిరియాలు, అల్లం, ఉప్పు.

ముందుగా గోధుమపిండిలో కొద్దిగా నెయ్యిపోసి, చిటికెడు ఉప్పు వేసి, నీళ్ళుతగినంతగా వేసి పూరి పిండి మాదిరిగా కలిపి పెట్టుకోవాలి.

బటాని గింజలు తొక్కలు తీసి తగినంత ఉప్పు వేసి మిక్సీలో వేయాలి. ఈ పిండి గట్టిగా కచ్చాపచ్చాగా వుండాలి. మిరియాలు, మసాలె దినుసులు, అల్లం మెత్తగా నూరి ఈ బటాని పిండిలో కలపాలి. కొద్దిగా నెయ్యి కూడా పోస్తే రుచిగా వుంటుంది.

ఈ పిండిని మనకి కావలసిన సైజులో వుండలు చుట్టుకుని పెట్టుకోవాలి. తర్వాత గోధుమపిండిని తీసుకొని సమమైన సైజులో వుండలు చేసి పెట్టుకోవాలి.

పూరీ ప్రెస్ తీసుకొని గోధుమపిండి వుండలని పూరీ మాదిరి ఒత్తుకుని, ఈ వత్తిన పూరీ మధ్యగా బటాని వుండని వుంచి, గోధుమపూరీతో లోపలి వుండ కనబడకుండా కప్పాలి. అన్ని కచూరీలు తయారు చేసుకోవడం అయ్యాక బాణలిలో నెయ్యిపోసి (లేదా నూనెగాని) ఈ కచూరీలను గోధుమరంగు వచ్చేదాక వేయించాలి.

-శ్రీప్రియ.(అత్తిలి)

"అంతేలే రంగన్నా! అయ్యగారి మాటిని ఎల్లిపో!" సర్పంచ్ అనుచరులు వంత పాడారు.

వారి మాటలకు విచలిత మనస్కుడైన రంగయ్య -

"ఇదేనా సామీ మీ నాయం? అమాయకురాలు! కుంటిది! నోరూ వాయా లేని ఆ అవిటి బిడ్డను అలా అన్యాయం సేసి వచ్చినాడే మీ బామ్మర్ది! పిలవనంపి యిశారన జరిపించేది గూడా లేదా సామీ? ఎవురి బిడ్డయినా ఒకటే గదా అయ్యా! దరమ పెబువులు మీరని వచ్చినానయ్యా! " అన్నాడు వినయంగా.

అతని మాటలు జాలిగొల్పుతూ పాషాణ హృదయులను గూడా కరిగించేవిగా ఉన్నాయి! కాని, దయాదాక్షిణ్యాలు ఏ కోశానా లేని ఆ సర్పంచ్‌కు అంతా హేళనగా ఉంది! నెమలి కన్నీరు వేటగానికి ముద్దా!

"రంగయ్యా! ఈ సోదంతా ఎందుకు గాని - ఇక ఇంటికెళ్లి, దిట్టంగా తిని, ఆయిగా పండుకో పో! నేను రేపు వాడిని పిలవనంపి, గట్టిగా మందలిస్తాపో! మళ్లీ మీ గుడిసె దాపులకు రావద్దని గట్టిగా జెబుతాలే! ఇంకెల్లు! " అన్నాడు పక పక నవ్వుతూ. అక్కడున్న వారంతాసర్పంచ్ నవ్వుతో శృతి కలిపారు. జరిగిన అవమానాన్ని తట్టుకోలేని రంగయ్యలో దుఃఖం, రోషం, ఆవేశం ఒకదానినొకటి పెనవేసుకొని పెల్లుబుకుతున్నాయి! కాని తాను బలహీనుడు! నిరుపేద! నిస్సహాయుడు! అంగబలం, అర్థబలం పుష్కలంగా ఉన్న ఆ మదాంధులను ఏమి చెయ్యగలడు! 'పేదవాని కోపం పెదవికి చేటు' అనే సామెత ఇంకా సజీవంగానే ఉన్నది కదా!

భుజాన ఉన్న తుండుగుడ్డను తీసి నోటికడ్డం పెట్టుకుని, కుమిలి పోతూ అక్కడి నుండి నిష్క్రమించాడు రంగయ్య.

"పిచ్చినాయాలు!" అంటూ చుట్టముక్కను నేలపై విసిరికొట్టాడు సర్పంచ్. అందరూ గలగలా నవ్వేరు.

ఎంత కూలీనాలీ చేసుకుని బ్రతికేవాడైనా రంగయ్య పౌరుషంగల వ్యక్తి! ఆత్మాభిమానం కలవాడు. ఆనాటినుండీ ఆ సర్పంచ్ ఆవరణలోకే కాదు, ఆ వీధివైపు కూడా వెళ్లడం మానుకున్నాడు! పాపం, ఆ అల్పజీవి అంతకంటె ఏమి చెయ్యగలడు?

* * * * * *

ఎంత పనికిరాని వస్తువని తృణీకరించినా దానితోనూ ఒకప్పుడు అవసరం వస్తుంది! అలాగే ఇప్పుడు ఖడ్గమృగంలాంటి ఆ సర్పంచుకు తూనీగలాంటి రంగయ్యతో అవసరం వచ్చిపడింది!

సంక్రాంతికని తల్లిగారింటికి వచ్చిన

వర్షం కురిసిన రాత్రి

కరువుతో అల్లాడు భువి సీమ
ప్రజల చూపుల్లో ఆకలి కురిసిన రాత్రి
తిండి బరువుతో జోగేదివి సీమ
ప్రజల్లో అమృతం కురిసిన రాత్రి
నిత్య సమస్యలతో తపించే
త్రిశంకు సీమ
జనుల్లో వర్షం కురిసిన రాత్రి!

—మల్లంపల్లి విజయకుమార్

సర్పంచ్ గారి ఏకైక పుత్రికా రత్నం యాదాలాపంగా తన పెరట్లోని బావిలోకి తొంగి చూచింది. ఆమె మెడలో ఉన్న పది తులాల బంగారు గొలుసు- కొక్కీ వదులుగా నుందో ఏమో- సర్రున జారి బావిలో పడిపోయింది! ఆమె గాభరా పడిపోయి, పరుగెత్తుకెళ్ళి తల్లితో చెప్పింది. ఆమె భర్తను పిల్చి, భయపడుతూనే, అమ్మాయివల్ల జరిగిన పొరపాటును తెలియజేసింది. ఆ మాట వింటూనే సర్పంచ్ నిరుత్తరుడైపొయ్యాడు! ఎందుకంటే-

అది పన్నెండు నిలువుల లోతుగల పురాతనమైన బావి. అంటే దాని లోతు 72 అడుగులన్నమాట! పైగా- ఆ బావికి మంచి ఊట ఉందేమో- నిరంతరం నిండుగా ఉండి నీలాలను ఒలికిస్తూ ఉంటుంది. ఆ ప్రాంతానికల్లా ఆ బావిలోకి దిగగల ఒకే ఒక మొనగాడు రంగయ్య మాత్రమే! అది స్ఫురించాక సర్పంచ్ కలవరపడిపోయాడు. అతని బుర్రలో ఇంకా మూడేళ్లనాటి ఆ సంఘటన మెదులుతూనే ఉంది! ఆ నాటి నుండీ రంగయ్య ముఖాన్ని తనకు చూపడం జరగలేదు! అంతేగాదు- అతడు తమ వీధిలోకి గూడా అడుగు పెట్టకుండా భీష్మించుకోవడం ఆయనకెరుకే! అందుకనే ఇక ఆ గొలుసు మీద ఆశ వదులుకున్నాడు!

కాని, ఇంటిలో ఆడవాళ్ల పోరుపడలేక తన వద్ద లెక్కలు చూచే గుమాస్తా పంతులును పంపాడు ప్రయత్నించి చూడమని. పంతులు రంగయ్య వద్దకు వెళ్లి నయానా భయానా చెప్పి చూచాడు. అతడిఎత్తులు పారక- ఇక లాభంలేదనుకుని తిరిగొచ్చి రంగయ్య మొండి పట్టుదలను గురించి సర్పంచ్‌కు తెలియపరిచాడు.

ఇప్పుడు విషయం నలుగురిలో పడింది. సర్పంచ్ అహం దెబ్బతిన్నది! ఎందులోను అపజయ మెరుగని తాను ప్రయత్నించి విఫలుడయ్యాడు! "కూటికి గతిలేని ఒక అనామకుడు నన్ను నిర్లక్ష్యం చేస్తాడా? సరే, వాడి సంగతి తర్వాత చూస్తాను!" అని తలను పంకించాడు క్రోధాతిశయంతో.

ఇంతలో ఎవరో చెప్పారు- సమీపంలోనే ఉన్న ఏదో గ్రామంలో ఎవరో ఒక గజ ఈతగాడున్నాడని! తక్షణం అతనిని పిలుచుకు రమ్మని మనిషిని తరిమాడు.

సమయానికి ఆ గ్రామంలో ఆ ఈతగాడు లేడు. అతడు వచ్చే వరకు ఉండి మరునాడుదయాన్నే వెంటబెట్టుకొచ్చాడు ఆ వెళ్ళిన వ్యక్తి. ఈతగాడు వస్తూనే బావిచుట్టూ గబగబా నాలుగుసార్లు ప్రదక్షిణం చేసాడు. గంభీరంగా కనుపించే ఆ బావిలోకి దిగను ధైర్యం చాలలేదు. "లోతు ఏ మాత్రముంటుంది?" అని అక్కడ ఉన్న ఒక ముసలాయన్ను అడిగేడు గుసగుసగా.

"పన్నెండు నిలువులు బాబూ!" అన్నాడాయన వణికే కంఠంతో. ఆ మాట వినగానే అతని గుండె ఝల్లుమంది!

కాని అక్కడ గుమిగూడి ఉన్న వారంతా అతడిని ఊపిరి తీసుకోనిస్తేనా! ఆడా, మగా అందరు "ఫరవాలేదు, దిగు!" అని ప్రోత్సహించసాగేరు. "గొలుసును తీసిచ్చావంటే వందరూపాయులు బహుమానంగా ఇస్తా!" ఆశ పెట్టాడు సర్పంచ్.

ఆ గజ ఈతగాడు ఇక విధిలేక బావిలోకి దిగాడు. రెండు మూడు సార్లు మునకేసి వచ్చి, "అబ్బే, లేదండీ!" అన్నాడు నీళ్లు కారే తలను విదిలిస్తూ.

"బాగా వెదికినవా?" అడిగాడు సర్పంచ్ ఆతృతగా.

"వెదికానండీ! గొలుసు కనుపిస్తేనా? సూది పడ్డా తేగలనండీ! మీ గొలుసు కనిపిస్తే ఎందుకు తేలేనండీ?" వళ్లు తుడుచుకుని పొడి బట్టలు వేసుకోసాగాడు.

సర్పంచ్ ఆలోచనలో పడ్డాడు. అతని మెదడులో తటాలున ఒక దురూహ మెదిలింది! "బావిలో గొలుసు పడ్డ సంగతి రంగయ్యకు తెలుసుగదా! వాడు రాత్రికి రాత్రే వచ్చి బావిలో దిగి గొలుసును మెత్తకపోయిండో ఏమో! లేకపోతే- ఈ గజీతగాడికి గొలుసు ఎందుకు కనపడలేదు? కచ్చితంగా అదే జరిగుంటది!"

ఈ ఆలోచన రాగానే సర్పంచ్ పండ్లు పటపట కొరుకుతూ ఆ నాలుగు గ్రామాల కూడలిలో ఉండే పోలీసు స్టేషను వైపుకు వేగంగా నడక సాగించాడు పంతులును వెంటబెట్టుకుని. ఇంత జరుగుతున్నా సర్పంచ్ బావమరిది పత్తాలేడు!

* * * * * *

"ఎవర్రా గుడిసెలో?" కర్కశమైన ఆ పిలుపుకు- "ఏంది సామీ!" అంటూ వెలుపలికి వచ్చాడు రంగయ్య. ఎదురుగా- యమదూతల్లాగా నిలువ బడున్న ఇద్దరు పోలీసులను చూచి గతుక్కుమన్నాడు.

"నీవేనా రంగయ్యవు?" అడిగాడొక పోలీసు రంగయ్యను ఎగాదిగా చూస్తూ.

"అవును సామీ!"నెమ్మదిగా గొంతును పెగల్చుకుని అన్నాడు రంగయ్య.

"అయితే పద- స్టేషనుకు!" లాఠిని మెడ మీద పెట్టాడు.

"నేనేం నేరం చేసినా సామీ?" గొంతులో మాట్లాడుతున్నాడు రంగయ్య.

"ఏమో! స్టేషన్‌కు పద! అక్కడే తెలుస్తది నీ నేరమేందో!" అని రంగయ్యను ముందుకు నెట్టుకుంటూ తమ వెంట తీసుకుపోసాగేరు. అది చూచిన చిన్ని భోరున విలపించసాగింది.

స్టేషన్‌లో- ఇన్స్‌పెక్టరు ముందు నిలిపారు రంగయ్యను. ఎస్.ఐ.- "నిన్నటి రాత్రి నీవు సర్పంచ్‌గారి బావిలోకి దిగావట, నిజమేనా?" కఠినంగా ప్రశ్నించాడు. రంగయ్య దిగ్భ్రాంతి చెందుతూ-

"అయ్యా! నేనా? వాళ్ల బాయి దగ్గర నాకేం పనయ్యా?" అన్నాడు రంగయ్య అమాయకంగా. ఎస్.ఐ. కోపం సర్రున నూట పది డిగ్రీలలోకి వెళ్లింది!

"ఒరే ముసలి ముండా కొడకా! దొంగ కూతలు కుయ్యకురా! అర్ధరాత్రి వేళ సర్పంచ్ గారి బావిలో దిగి బంగారం గొలుసును కాజేసి, ఏమీ ఎరగనట్లు నటిస్తావురా? అసలా బావిలోకి నీవు తప్ప యింకెవరూ దిగలేరని గ్రామస్తులంతా చెబుతున్నారు గదా! ఖచ్చితంగా నీవే తీశావు! చెప్పు, ఆ గొలుసు నెక్కడ పెట్టావ్?" అరిచాడు బిగ్గరగా.

"రామ రామ! నాకేం పాపం తెలియదయ్యా! నేను నిన్న రాములమ్మ సేలో పనిజేసి, రేత్రి పొద్దుబోయి యింటికి వచ్చినా! ఇంత సంగటి దిని పడుకున్నా! పేనమెట్ట బొయ్యిందో యెరికేలేదు! అంతేగాని నాకేం తెలవ దయ్యా! సత్తెపెమానకంగా, నా బిడ్డ సాచ్చిగా చెబుతుండా సామీ! " అంటూ రంగయ్య గట్టిగా చెంపలేసుకున్నాడు.

ఎస్. ఐ. ఆగ్రహోదగ్రుడయ్యాడు. గుడ్లురుముతూ-

"ఏరా ముసలోడా! నా దగ్గరట్రా నీ కల్లబొల్లి కూతలు! " ఫట్ మంది రంగయ్య వీపు మీద లాఠీ దెబ్బ.

"చెప్పు! లేకపోతే నీ ఎముకలిరిచేస్తా! " మళ్లీ ఫట్ ఫట్!

"ఓరి నాయనో! ఓయమ్మో! నేనేమెరుగను దేవుడో! " శోకండాలు పెట్టసాగేడు రంగయ్య మెలికలు తిరిగిపోతూ.

"చెప్పరా, దొంగ రాస్కెల్!." ఫటా ఫట్! దెబ్బ మీద దెబ్బ! రంగయ్య బడుగు దేహం హూనమై పోతున్నది! పాపమా వృద్ధుడు ఆ

దెబ్బలకు ఓర్చుకోలేక హాహాకారాలు చేస్తున్నాడు!

"చెప్పరా చెప్పు!" ఇన్‌స్పెక్టర్ కొంచెం అలుపు తీర్చుకుంటున్నాడు!

ఇంతలో రంగయ్య బుర్రలో తటాలున ఏదో స్ఫురించింది! వెంటనే-

"సామీ! ఈ ఒక్క మనవి ఆలకించండయ్యా! ఆ బాయిలో దిగేవోడు యీ పక్కలేడు? ఆ మాట నిజం! వాడెవరో దిగి సూసినాడంటే నాకు నమ్మకం కుదరడంలేదు! నేనే దిగి సూత్తాను! నన్నా బాయికాడికి తీసుకు పోండి సామీ! నా అనుమానం తీర్సుకోనీండి సామీ!"

అని ఏడవసాగాడు.

ఏ కళ నున్నాడో గాని ఎస్. ఐ. అందుల కంగీకరించాడు.

వెను వెంటనే ఎస్. ఐ. మరి ఇద్దరు పోలీసులు రంగయ్యను వెంట బెట్టుకుని సర్పంచ్ యింటి వద్దకు వచ్చారు. రంగయ్య అవమాన భారంతో - శిరస్సును పూర్తిగా వంచుకుని ఖిన్నుడై- దేవుని మీద భారం వేసి - వాళ్లతోటే బావి దగ్గరకు నడిచాడు. వారిని చూస్తూనే సర్పంచ్, ఆయన పరివారం బావి దగ్గరకు పరుగెత్తారు.

"దిగరా, దిగు!" అని ఎస్. ఐ. గర్జించగానే రంగయ్య నెమ్మదిగా- మొల పంచెను గట్టిగా పైకి ఎగ్గట్టి, గోచీని బిగించాడు. బావి పైన గిలక బిగించిన దూలానికి ఒక చేంతాడును గట్టిగా బిగించాడు. దాన్ని ఆసరాగా చేసుకుని - సర సరలోనికి దిగి- చేంతాడును వదిలి - బుడుంగున నీటిలోకి వెళ్లిపొయ్యాడు!

అందరూ బావి చుట్టూ నిలువబడి లోపలికి ఆతృతగా చూస్తున్నారు. నీటి పైకి బుడ బుడమని బుడగలు వస్తున్నాయి! నిముషాలు గడుస్తున్నాయి! ఎస్. ఐ. క్షణ క్షణానికి వాచీ వంక చూస్తున్నాడు. ఒకటి.... రెండు.... మూడు.... నాలుగు.... ఐదు నిముషాలు కావస్తుండగా బుడుంగున నీళ్ల పైకి వచ్చాడు రంగయ్య. నోటిలోని నీటిని ఉమ్మి, చేంతాడును అంది పుచ్చుకొని చక చకా పైకి ఎగబ్రాకి వచ్చాడు. తలపై నుండి క్రిందికి నీళ్లు కారి పోతున్నాయి. గడ గడ వణుకుతూ మొలలో దోపుకోనున్న గొలుసు ను తీసి ఎస్. ఐ. చేతిలో పెట్టాడు! అందరూ సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయారు! ఎస్. ఐ. చిరునవ్వుతో గొలుసును సర్పంచుకు అందించాడు. గొలుసును అందుకున్న సర్పంచ్ ముఖం క్షణాలలో గంభీరంగా మారిపోయింది! క్రూరంగా చూస్తూ -

"నా అనుమానం నిజమే అయ్యింది సార్! నిన్నటి రాత్రి వీడే ఆ గొలుసును బావిలోపల ఏ బొక్కలోనో దాసి పెట్టుంటాడు! అందుకనే నిన్న ఆ గజీతగానికి కనపడక పోయింది. ఈ ముసలోడు మీ దెబ్బలకు తట్టుకోలేక సరా సరి తాను పెట్టిన చోటికెళ్లి గొలుసు తెచ్చిచ్చాడు! నా కోసరం మీరు శ్రమపడ్డందుకు నమస్కారాలు!" అన్నాడు.

ఆ మాటలకు అందరూ ఆశ్చర్య చకితులయ్యారు. కాని రంగయ్య గుండె లకు ఈటెల్లా తాకినై అతని మాటలు.

కోపాన్ని, దుఃఖాన్ని లోలోపలే దిగమ్రింగి,

"నన్ను వదిలెయ్యండి సామీ! యెల్లిపోతా!" అని ఎస్. ఐ. ని వేడుకున్నాడు. ఆయన ఒక్క క్షణం ఆలోచించి -

"ఒరే ముసలోడా! కనికరంతో నిన్ను ఇప్పటికి వదిలిపెడుతున్నా! ఇంకెప్పుడూ ఇలాంటి దగాకోరు పనులు చెయ్యమాక! వెళ్లు! " అన్నాడు అసహ్యించు కొన్నట్లుగా.

రంగయ్య గ్రుడ్ల నీరు గ్రక్కుకుంటూ, కాళ్లు తడబడుతూండగా నెమ్మదిగా యిల్లు చేరాడు. చిన్ని తండ్రిని చుట్టుకుని బావురుమంది. పేదవారి నిజాయితీ. సోదెలోకి కూడా రాదన్న సత్యాన్ని ఎరుగని అమాయకులు!

తెల్లవారేసరికి ఆ గుడిసెను ఖాళీ చేసి, అసలా గ్రామాన్నే వదిలి ఎటో వెళ్లిపోయారు అభిమానధనులైన ఆ తండ్రీ తనయలిద్దరూ! ●



జీవితంలోని ఉద్రిక్తతలు మిమ్మల్ని మందగొడిగా చేస్తున్నాయా?

జీవితం కష్టమైంది. పనిలో ఉద్రిక్తత, ఇంట్లో సమస్యలు. నీ శరీరానికి హాని కల్పించే విధంగా మనసును మలుస్తాయి. దీనితో నిస్పృహతో కూడిన మందగొడితనం, నిర్వీర్యం, మానసికంగా, శారీరికంగా అలసట, నిస్సత్తువ సంక్రమిస్తాయి. కాని ఇప్పుడు ఈ సమస్యలన్నిటికి గట్టి మందు ఉంది. "వైద్యనాథ్- విటా-ఎక్స్". కేవలం రోజూ రెండు మాత్రలు వేసుకోండి. మిమ్మల్ని చూసుకుని మీరే ఆశ్చర్యపడతారు.



B/VITA/ IT.

బైద్యనాథ్ విటా-ఎక్స్
మరీమరీ చురుకుదనానికీ-శక్తికీ.

అన్ని ప్రముఖ మందుల షాపులలో దొరుకుతుంది